నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

నాగర్‌కర్నూల్

మంగళవారం 5 డిసెంబర్ 2023
TUESDAY, DECEMBER 5, 2023

NAGARKURNOOL

పేజీలు : 8
PAGES

**సెంటర్ స్ప్రెడ్‌లో..**

*యాసంగి సీజన్‌లో* పంటలు సాగు చేసేందుకు రైతన్నలు సిద్ధమయ్యారు. వానకాలం సీజన్ ముగిసి ధాన్యం విక్రయాలు జోరందుకున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు యాసంగి కోసం ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే, వర్షాభావం వల్ల భూగర్భ జలమట్టాలు పడిపోయాయి. ఎగువ నుంచి కృష్ణా నదికి వరదలు రాకపోవడం, శ్రీశైలం జలాశయంలో ఆశించిన స్థాయిలో నీటి నిల్వ లేకపోవడంతోపాటు రాష్ట్రంలో ప్రభుత్వం కూడా మారింది. ఈ నేపథ్యంలో గత యాసంగి సీజన్‌తో పోలిస్తే ఈసారి సాగు గణనీయంగా తగ్గే అవకాశమున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారం వరి మినహాయిస్తే నాగర్‌కర్నూల్ జిల్లాలో కేవలం 90,328 ఎకరాలకు మాత్రమే పంటల ప్రణాళిక తయారు చేశారు. ఈ మేరకు 79,887 ఎకరాల్లో వేరుశనగ, 10,743 ఎకరాల్లో మినుములు సాగు చేయనున్నారు. వేరుశనగ పంట మరో 30 వేల ఎకరాలకు చేరొచ్చని అంచనా. పూర్తి స్థాయిలో నివేదికల తర్వాత 1.20 లక్షల ఎకరాల వరకు వరి సాగు చేయొచ్చని అధికారులు పేర్కొంటున్నారు.

- నాగర్‌కర్నూల్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ)



# చలికాలం.. జర పైలం

- పడిపోతున్న కనిష్ఠ ఉష్ణోగ్రతలు
- జాగ్రత్తలు అవసరమంటున్న వైద్య నిపుణులు
- వ్యాధులు ప్రబలే అవకాశం
- ప్రాణాలకు పొంచిఉన్న ప్రమాదం
- జాగ్రత్తలు తీసుకోకుంటే అంతే!

వివరాలు 5లో..

రోజురోజుకూ చలి తీవ్రత పెరుగుతున్నది. పగటిపూట సాధారణ ఉష్ణోగ్రతలు పడిపోతుండడంతో రాత్రి కనిష్ఠంగా నమోదవుతున్నాయి. అయితే, చలి నుంచి రక్షణ పొందేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎలాంటి పండ్లు తినాలి, ఏ సమయంలో ఏఏ ఆహారం తీసుకోవాలి అనే అంశాలను వివరిస్తున్నారు. అలాగే, చర్మ రక్షణ కోసం సన్‌స్కిన్ లోషన్లతోపాటు ఇంట్లోనే పాటించగలిగే చిన్న చిన్న చిట్కాలను చెబుతున్నారు. ప్రధానంగా చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ఎవరూ భయాందోళనకు గురికాకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలంటున్నారు.

- బాలానగర్, డిసెంబర్ 4

# యాసంగికి వేళాయె..

- పంటల ప్రణాళిక సిద్ధం చేసిన అధికారులు
- అత్యధికంగా సాగుకానున్న వరి, వేరుశనగ
- వర్షాభావంతో రైతుల వెనుకంజ
- గత సీజన్‌తో పోలిస్తే సాగు తగ్గుతుందని అంచనా







విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

## ఓడినా ప్రజల మధ్యనే ఉంటాం..

- ఎన్నికల ఫలితాలను సమీక్షిస్తాం
- ప్రజల కోణం తెలుసుకుంటాం..
- మేము చేసిన అభివృద్ధి పనుల్లో ప్రజలకు ఎప్పటికీ గుర్తుంటాం..
- రైతుబంధును తక్షణమే విడుదలచేయాలి
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

8

## ఏ కష్టం వచ్చినా ముందుంటా..

- ప్రభుత్వం రాలేదని అధైర్యపడకండి..
- కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటా
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

8

## గులాబీ సైనికులే నా బలం.. బలగం

- నారాయణపేట మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

8

## ప్రజా తీర్పును గౌరవిస్తాం

- దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి